బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా శ్రీనాథ్

శ్రీనాథ్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మే 19: మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా బర్ల శ్రీనాథ్ నియామకం అయ్యారు. ఈ మేరకు శ్రీనాథ్‌కు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో విద్యారంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆంగ్ల మాధ్యమ విద్యను గురుకులాల ద్వారా పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ప్రభుత్వం అనుసరించే విద్యా వ్యతిరేక విధానాలు, విద్యా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భద్రారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, మే 19: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

దివ్యాంగులకు చక్రాల కుర్చీల అందజేత



దివ్యాంగుకుల చక్రాల కుర్చీలను అందజేసిన దాతలు

శామీర్‌పేట, మే 19: మూడుచింతపల్లి మండలం జగన్‌గూడ, సంపన్‌బోల్ గ్రామాల దివ్యాంగులకు ప్రొఫెసర్ కొల్లూరి హరగోపాల్, భారతి దంపతులు చక్రాల కుర్చీలను అందజేశారు. దాతలు మనిగండ్ల కిష్టయ్య అండ్ సన్స్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం జగన్‌గూడలో జరిగిన కార్యక్రమంలో చక్రాల కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, దివ్యాంగులు శంకర్‌రావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 19: నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీలో ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం సత్యనారాయణ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందుకు స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ, హారతి, పవలింపు సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు

శామీర్‌పేట, మే 19 : శామీర్‌పేట మండలం లాల్‌గడీమలక్‌పేట భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు నీలం భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండలం అధ్యక్షుడు బండి నాగభూషణం ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా బండి రాములు, ఉపాధ్యక్షుడిగా గంట రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్, సహ కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా నారాయణ, ఆర్గనైజర్లుగా రామకృష్ణ, మాధవ, నర్సింహ, మల్లేశ్, యాదగిరిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘం నేతలను ఘనంగా సత్కరించి, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

ఉప్పల్ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

సాంస్కృతిక కార్యక్రమంలో ఓ సన్నివేశం

ఉప్పల్, మే 19: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం కుమారి అంజలి పెనుగొండ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది. తాండవ నృత్యకారి మూషిక వాహన, రుక్మిణి ప్రవేశం, బ్రహ్మాంజలి, పలుకే పంగారమాయెనే, పుష్పాంజలి, అలివేలు మంగ, కులుకగ నడవరో, నమశ్శివాయతే, గోవర్ధన గిరిధర, జతిస్వరం, చక్కని తల్లికి చాంగ్ భళా, కృష్ణ శబ్దం, గోవిందా గోవిందా అంశాలను నటీమణులు నిధి, సుధేష్ణ, వంశిక, సిరి, తనూజ, అనన్య, స్నికిత, కీర్తి మొదలైన వారు ప్రదర్శించారు.

26 నుంచి శృంగేరి శారదాశంకమఠం వార్షికోత్సవాలు

అల్లాపూర్, మే19 : మోతీనగర్ పరిధిలోని శ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం శ్రీ శృంగేరి శారదా శంకరమఠం 25వ వార్షికోత్సవాలు 26 ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి సీఎస్ఆర్ మూర్తి ఆదివారం తెలిపారు. మొదటిరోజు ఆదివారం ఉదయం 7 గంటలకు గురువందనం, గురుపాదుకా పూజ, శ్రీ ఆది శంకరాచార్యుల అష్టోత్తర శతనామార్చన,గణపతి పూజ కలశస్థాపన, 10 గంటలకు శ్రీలక్ష్మి గణపతి హోమంతో పూజలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే

చర్లపల్లి, మే 19: నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియాగాంధీనగర్ ఫేజ్1 నూతన కమిటీ ప్రమాణాస్వీకారోత్సవానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సోనియాగాంధీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం కాలనీ నూతన కమిటీ సభ్యులు శ్యామల భిక్షపతి, పలుగుల గోపాల్, తాండ్ర యాదగిరి, మైలారం బాల్‌నర్సింహ, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పావనీమణి పాల్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, నాయకులు మహేశ్‌గౌడ్, మల్లేశ్, హరినాయక్, పద్మారెడ్డి, సీతారామిరెడ్డి, రాములు యాదవ్, మహేందర్, బాల్‌నర్సింహగౌడ్, సిద్దుగౌడ్, దామోదర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఇండ్ల మధ్యనే మురుగు..పరుగు..

కీసర, మే 19: ఇండ్ల మధ్యనే మురికినీరు ప్రవహిస్తుంది. దీనికి తోడు పందుల స్వైరవిహారం అయినా పంచాయతీ అధికారుల పట్టించుకోవడంలేదు. కీసరలోని ప్రధాన రోడ్డుకు ఆనుకొని తుర్కొల్ల వెంచర్ ఉంది. ఆ కాలనీలో చాలామంది కొత్త ఇండ్లను నిర్మించుకొని జీవిస్తున్నారు. దానికి ముందు మెయిన్‌రోడ్డులో ఓ కట్టెల మిషన్ యజమాని 4 అంతస్తుల ఇల్లు నిర్మించుకొని ఆ ఇంట్లో నుంచి వెలువడే మురికి నీటినంతా అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లనీయకుండా వెనుక ఉన్న కాలనీల్లోకి పంపిస్తుండటంతో పెద్ద మురికి కూపంగా మారిపోయింది. ఆ మురికిలో ప్రతిరోజు పందుల స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ఆ కాలనీ వాసులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్థానికులు పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టీపట్టన్నట్లు వ్యవహరిస్తున్నాన్నరన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పట్టించుకొని కాలనీల్లోకి మురికినీరు రాకుండా కట్టడి చేయాలని కోరుతున్నారు.

కీసర మెయిన్ రోడ్డుకు సమీపంలోని తుర్కొలవెంచర్ కాలనీల్లోకి వస్తున్న మురికినీరు

వైభవంగా శ్రీవారి చందనోత్సవం



శ్రీవారి చందనోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేరేడ్‌మెట్, మే 19: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీవారికి ఆదివారం వైభవంగా చందోత్సవం జరిగిది. ఉదయం 7గంటలకు 108 కలశాలతో ప్రారంభమైన శతఘటాభిషేకం అనంతరం చందనోత్సవం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు తెలిపారు. నియోజకవర్గం లోని ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాటు చేశామని దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి రవీంద్ర రెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామని చెప్పారు. ఈకార్యక్రమలో ఆలయ క్లర్కు సుధాకర్, స్వామివారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ విఫలం



ఏదులాబాద్‌లో రైతులకు కాంటాలను అందజేస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి.

ఘట్‌కేసర్,మే19: ఘట్‌కేసర్ మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదివారం కాంటాలను అందజేశారు.గ్రామంలో ధాన్యం అమ్మడానికి రైతులు పడుతున్న ఇబ్బందులను ఎంపీపీ గుర్తించి రెండు కాంటలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటిస్తున్నా,గ్రామాల్లో అమలు చేయడం లేదని పేర్కొన్నారు.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్నకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మల్కాజిగిరి, మే 19: బీజేపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల అరెస్టయిన కార్పొరేటర్ శ్రవణ్ కుటుంబాన్ని ఆదివారం మల్కాజిగిరిలో కేంద్ర మంత్రి పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులుపెట్టి వేధిస్తున్నారని అన్నారు. తప్పుడు కేసులకు బయపడేది లేదని, న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్ తండ్రి రాంబాబు, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి. శ్రీనివాస్‌ముదిరాజ్, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీకాంత్‌గుప్త, శ్రీనివాస్, ధన్‌రాజ్, బాలచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ,



కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు, పట్టణవాసులు

కన్నులపండుగగా లక్ష్మీనృసింహ కల్యాణం

మేడ్చల్, మే 19 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో లోక కల్యాణాన్ని కాంక్షించి ఆదివారం ఉజ్జయిని మహంకాళి భక్తుడు విష్ణు శౌర్య ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నృసింహ కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు భక్తుల నామ స్మరణ మధ్య అమ్మవారు, స్వామి వారికి శాస్త్రోయుక్తంగా వివాహ మహోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాలుపంచుకున్నారు. కల్యాణోత్సవ అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి కల్యాణోత్సవంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన విపంచి మ్యూజిక్ అకాడమీ కళాకారుల బృందం మధురమైన గానమృతంతో భక్తులను ఆకట్టుకున్నారు.

రేపటి నుంచి నృసింహ జయంతి వేడుకలు

నేరేడ్‌మెట్, మే 19: గౌతంనగర్ డివిజన్‌లోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధి నామ సంవత్సర వైశాఖ మాసం శుక్లపక్షం సందర్భంగా 21తేదీ నుంచి 22 వరకు శ్రీ నృసింహ జయంతి వేడుకలు జరగనున్నట్లు ఆలయ చైర్మన్ అరుణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 21 మంగళవారం ఉదయం 5గంటలకు స్వామివార్లకు అమ్మవార్లకు పంచామృత అభిషేకం, 9గంటలకు అంకురారోపణ, విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనము ఉంటాయి. 22న 7గంటలకు స్వామివారి మూలమంత్ర హవనము 11గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవము, మహానివేదనము హారతి, మంత్రపుష్పము ఉంటాయని దేవాలయ కార్యనిర్వాహణాధికారి రమాదేవి, అర్చకులు రఘు కిరణాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLEPRL. DISTRICT JUDGE,MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
I.A. NO. 287OF 2023
IN
O.S. NO.41 Of 2023
Between:
Mukta Naga Ramesh Naidu ...Petitioner/Plaintiff
And
Ram Babu @ Ramesh Naidu & Others
...Respondents/Defendants
To
(1) Sri, Ram Babu @ Ramesh Naidu,S/o not known to the plaintiff, aged about 52 years, occ. Business, R/o Plot No. 167, Kamalapuri Colony, Srinagar Colony, Hyderabad - 73 (2) Sri. M. Jaya Raj, S/o Sri.Ashirvadam, Aged About 64 Years, Occ: Rtd. Employee, R/o. H. No. 321, Midhani Depot, Kanchanbagh, Hyderabad-58. (3). Sri. D.V.Raja Rathnam,S/o Vishwanatha Rao,Aged About 65 Years, Occ: Retaided Employee, R/o. Quarter No. C-42/11, Drdo Township, Kanchanbagh, Hyderabad-58. (4) Sri. M. Rajeswarrao, S/o Sri. M.I.Isaac, ,Aged About 62 Years, Occ: Rtd. Employee, R/o. Quarter No. B-21/3, Drdo Township, Kanchanbagh, Hyderabad-58. (5) Sri. K.N. Hedau, S/o Late Narayana,Aged About 64 Years, Occ: Rtd. Employee, R/o. Quarter No. C-22/1, Kanchanbagh, Hyd-58. (6) Sri E.V.R. Rao, S/O Sri Chandraiah, Aged About 65 Years, Occ: Retaided Employee, R/O H. No. 8-88/2, Dilsukhnagar, Hyderabad-60
...Respondents/Defendants
NOTICE
Please take a notice that the above-named Petitioner/ Plaintiff had filed the above Suitto suit for declaration of title and cancellation of sale deeds vide d.no. 4332/2004, 4331/2004, 4330/2004, 4329/2004, 4328/2004, dated 13-04-2004 in respect of the suit "schedule property.The Hon'ble court directed us to issue notice to you by the way of publication. That the above case stands posted on 11.06.2024 at 10.30a.m. before this Hon'ble Court for your appearance and counter if any.
Therefore, you are hereby directed to appear before the Hon'ble Prl. District Judge, MedchalMalajgiri District, at Kushaiguda, on the above said dates in person or through your counsel, otherwise the matter will be decided according to law.
SCHEDULE OF PROPERTY
All that the Plot bearing No. C, admeasuring 250.3 Sq. Yards, in Survey No.76 part, House No 7-63/2, situated at Peerzadiguda Village, and Gram panchayat, (Presently Peerzadiguda Municipality), Ghatkesar Mandal(old), Medipally Mandal (new), Ranga Reddy District, at present Medchal-Malkajgiri District, and bounded by. NORTH: 30" wide Road. SOUTH: Plot NO'B & A, EAST: Plot No. A, WEST: Plot No. C Part and Open Land
//BY ORDER OF THE COURT//
Sd/- **B SHANKAR GOUD**
Office 8-1/18, Medipally (V) (M),
M M-District, T.S.,-98 Ph. # 9000602088

కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మౌలాలి డివిజన్ గాయంత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

మల్కాజిగిరి, మే 19: కాలనీ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని మౌలాలి డివిజన్ గాయంత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంటేకార్ మహేశ్‌అన్నారు. ఆదివారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలో అధ్యక్షుడుగా కంటేకార్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, కోశాధికారిగా మైఖేల్ ఎన్నికైనారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యు లు రాజు, సింగారస్వామి, సురేందర్ రెడ్డి, స్వామి, దేవేందర్, కాలనీ నాయకులు మాజీ అధ్యక్షుడు లోహిత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, దయాకర్, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్‌గౌడ్, రమేష్, గంగాధర్, ఆదిత్య, విక్రమ్, దీరజ్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చర్లపల్లి,మే19:భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు సీపీఎం నాయకులు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, కృష్ణాజిల్లా సీఐటీయూ కార్యదర్శి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాప్రా సర్కిల్ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీఎం నాయకులు గొడుగు యాదగిరిరావు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, కేకే.ప్రసాద్, దేవిరెడ్డి, శారదలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాథోడ్ సంతోష్, పీబీ.చారి, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, సీహెచ్.ప్రసాద్, గణేశ్, కొండల్‌రెడ్డి, కేవీ.చారి, గౌసియా, శారద, పోతురాజు, శివన్నారాయణ, రామ్మోహన్‌రావు, రుక్కయ్య, దేవిరెడ్డి, శివరామకృష్ణ, ఆర్ఎస్ ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ సీపీఎం పార్టీ కార్యాలయంలో ..

మల్లాపూర్: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉప్పల్ సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం నేతలు సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం వినోద, ఉప్పల్ సీపీఎం పార్టీ నాయకులు జె. వెంకన్న. భీష్మాచారి, ఉర్మిళ, ఉపెందర్, వెంకటేశ్, పద్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

దుండిగల్ మే 19 : వివాహిత అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసు కథనం ప్రకారం.. చత్తీస్‌ఘడ్‌కు చెందిన ఉత్తమ్ ఠాగూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం (సర్కిల్) డివిజన్‌లోని కైసర్‌నగర్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఉత్తమ్‌ఠాగూర్‌కు తన ప్రాంతానికే చెందిన కల్పనాదేవితో వివాహమైంది. కల్పనాదేవి శనివారం రాత్రి 11: 30 గంటల ప్రాంతంలో భర్తకు చెప్పకుండా బయటకు వెళ్లింది. తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన ఉత్తమ్‌ఠాగూర్ ఆచూకీకోసం చుట్టుపక్కల వెతికాడు. బంధువులు,స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీశాడు. ఫలితం లేకపోవడంతో ఆదివారం సాయంత్రం సూరారం పోలీసులకు ఫిర్యా దు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఆమె ఓ వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడేదని ఉత్తమ్‌ఠాగూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులకు అభినందనలు

శేరిలింగంపల్లి, మే19 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని తరపున ప్రచారంలో అహర్నిశలు శ్రమించిన బీఆర్ఎస్ శ్రేణులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అభినందించారు. కొండాపూర్ డివిజన్ ప్రేంనగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా కొండాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేశారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు పార్టీని వీడినప్పటికి కిందిస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నిర్వహించిన ప్రచారంలో చురుకైన పాత్ర పోషించడం హర్షించదగిన విష యం అన్నారు. శ్రీనివాస్ నాయుడు, మంగళికృష్ణ,ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కలిసిన ప్రేంనగర్ కాలనీ బీఆర్ఎస్ నాయకులు

సమ్మర్ క్యాంపులో.. రేపు క్విజ్ పోటీలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 19 : జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా 21న విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామని కూకట్‌పల్లి జడ్పీ అభిలాష తెలిపారు. జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలోని 44 కేంద్రాల్లో నిర్వహించే క్యాంపుల్లో 4వేల మంది విద్యార్థులు క్రీడానైపుణ్యాలు పెంపొందించుకుంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించడానికి ఏర్పా ట్లు చేసినట్లు తెలిపారు. మంగళవారం (ఈ నెల 21న) కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లోని జీహెచ్ఎంసీ క్రీడా ప్రాంగణంలో ఉదయం 7 గంటలకు పోటీ లు ప్రారంభమవుతాయని తెలిపారు. సమ్మర్ కోచింగ్‌లో పాల్గొన్న వారు(6 నుంచి 16 ఏండ్లు) అర్హులని తెలిపారు. కోచ్ అంజిబాబు (9652 777713), సహాయక కోచ్ వెంకట్‌రావు (9908 770800) సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని జడ్పీ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT & SESSIONS JUDGE-CUM METRO POLITANSESSIONS JUDGE-CUM ADDL.FAMILY COURT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT: MALKAJGIRI
O.S.No. 71 of 2024
Between :
1. Kurapati Kushalaiah s/o Late Kurapati Rajaram,
2. Kurapati Srisailam s/o Late Kurapati Rajaram,
3. Kurapati Venkatesham s/o Late Kurapati Rajaram,
4. Kurapati Pandu s/o Late Kurapati Rajaram, 5. Smt. Bingi Chandrakala w/o Bingi Bikshapathi 6. Smt. Vanam Padma w/o Vanam Krishna ...Plaintiffs
AND
1. The Tahsildar, Ghatkesar Revenue Mandal, Medchal-Malkajgiri District At Ghatkesar
2. All Concerned ...Defendants
To
All concerned
NOTICE
Please take notice that the above named plaintiff have filed above suit for declaration to declare the plaintiff as Legal Heirs and successors to succeed her estate of **Smt. Kurapati Manemma W/o. Late Kurapati Rajaram** who died intestate on **09-12-2022**, in respect of the suit schedule property i.e All that the piece and parcel of Agricultural Land bearing Survey No.236/A, admeasuring Ac.4-08 guntas, situated at Ankushapur village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by:NORTH :Railway Line, SOUTH: Land in Sy.No.235 belongs to B.Dhan Reddy EAST:Land in Sy.no.225, WEST:Land in Sy.No.237 and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on **11.06.2024** at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.
// By Order of the court //
Sd/- **VENKATESWAR RAO PUJARI**, Advocate
Mamatha Nagar Colony, Nagole, L.B.Nagar, Hyderabad, Cell No.: 9948480899.